Civil Services (Main)
Examination- 2025

**SLPM-U-TLG**

# తెలుగు / TELUGU

## పేపరు I / Paper I

## (సాహిత్యం) / (LITERATURE)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు<br>*Time Allowed : **Three** Hours* | గరిష్ఠ మార్కులు : **250**<br>*Maximum Marks : **250*** |

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ **మూడింటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

## SECTION A

**Q1.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(సమాధానం 150 పదాలకు మించరాదు) : *10×5=50*

(a) ఆంధ్రము, తెలుగు, తెనుగు పదవ్యుత్పత్తులలోని హేతుబద్ధతను చర్చించండి. *10*

(b) రాయలసీమ మాండలికపు ప్రత్యేకతను గురించి రాయండి. *10*

(c) జాతీయాలు, పలుకుబళ్లు, నుడికారాలు అనువదించటంలో ఎదురయ్యే సమస్యలు తెలుపండి. *10*

(d) పారిభాషిక పదకల్పనలో ఎదురయ్యే సమస్యలను గురించి రాయండి. *10*

(e) తెలుగు భాష ఆధునీకరణలో T.V. ల పాత్రను వివరించండి. *10*

**Q2.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) తెలుగు భాషపై సంస్కృత భాషా ప్రభావాన్ని విశ్లేషించండి. *20*

(b) వాక్యంలో ఉండవలసిన ప్రధానాంగాలేమిటో పేర్కొని, కర్మణి వాక్యాలు తెలుగు భాషకు సహజమోకాదో చర్చించండి. *20*

(c) ఉత్తరాంధ్ర మాండలికాన్ని చర్చించండి. *10*

**Q3.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) తెలుగు భాషలోని ధ్వని పరిణామ రీతుల్ని వివరించండి. *20*

(b) తెలుగు వ్యావహారిక భాషా పరిణామాన్ని ప్రాచీన సాహిత్య భాషతో పోల్చి నిరూపించండి. *20*

(c) తెలుగు భాష ఆధునీకరణలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర. *10*

**Q4.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) 'తెలుగు భాష మధ్యద్రావిడ భాషాకుటుంబానికి చెందినది' – నిరూపించండి. *20*

(b) అనువాద పద్ధతులను గురించి రాయండి. *20*

(c) తెలుగు భాష ఆధునీకరణలో భాషా ఉద్యమాల పాత్రను తెలుపండి. *10*

## SECTION B

**Q5.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**(సమాధానం 150 పదాలకు మించరాదు) :** *10×5=50*

(a) 'నన్నయశైలికి నమూనాలు ప్రాఙ్నన్నయయుగ సాహిత్యంలో కనిపిస్తాయి' – చర్చించండి. *10*

(b) శివకవియుగంలోని శతికాలను పరిచయం చేయండి. *10*

(c) శ్రీనాధుని చాటువుల వల్ల తెలుస్తున్న అతని జీవితాన్ని వివరించండి. *10*

(d) అన్నమయ్య భావుకతాశక్తిని తెలుపండి. *10*

(e) మినీ కవిత్వాన్ని గురించి రాయండి. *10*

**Q6.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) తిక్కన రసాభ్యుచిత బంధాన్ని గురించి రాయండి. *20*

(b) దక్షిణాంధ్ర యుగ సాహిత్య విశిష్టతను గురించి రాయండి. *20*

(c) గురజాడ కవిత్వంలోని అభ్యుదయ దృక్పథాన్ని సమీక్షించండి. *10*

**Q7.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) స్త్రీవాద సాహిత్యాన్ని గురించి రాయండి. *20*

(b) 'జానపద వీరగాథ' – లక్షణాలను పేర్కొని, తెలుగులోని వీరగాథలను గురించి రాయండి. *20*

(c) భారతరచనకు నన్నయను ప్రేరేపించిన సామాజిక చారిత్రక అంశాలు తెలుపండి. *10*

**Q8.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) ఆముక్త మాల్యద కావ్యంలోని జనజీవనాన్ని విశ్లేషించండి. *20*

(b) ఎర్రన పేరిట ఒక సాహిత్యయుగము అవసరమా ? చర్చించండి. *20*

(c) నేటి కాలంలో కథారచన వ్యాప్తికి గల కారణాలను వివరించండి. *10*